**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.1-05-2017.**

## పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

విధి నిర్వహణలో భాగంగా విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ విభాగాలలో సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య పాలనలో చిత్తశుద్దితో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి ది.30.04.2017న పదవీవిరమణ చేసిన ఆరుగురు పోలీస్ అధికారుల/ సిబ్బందికి వీడ్కోళ్ళ అభినందన సభ ది.01-05-2017న నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పదవీ విరమణ చేస్తున్న అడిషనల్ డి.సి.పి. శ్రీ కమలాకర్ రెడ్డి గారితో పాటు ఒక మహిళా ఎస్.ఐ, ఒక ఏ.ఎస్.ఐ., ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ళకు మరియు ఏ.ఆర్.హెడ్.కానిస్టేబుల్ లకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ సన్మానించి, వారికి పెంక్షన్ బెనిఫిట్స్ అందజేయడం జరిగింది.

**పదవీ విరమణ పొందిన వారి వివరాలు :**

(1) శ్రీ కమాలాకర్ రెడ్డి గారు, అడిషనల్ డి.సి.పి.,సిటీ సెక్యూరీటీ వింగ్,విజయవాడ సిటీ.
(2) శ్రీమతి పి.శేషమాంబ గారు, డబ్ల్యూ.ఎస్.ఐ.230, పి.సి.ఆర్, విజయవాడ సిటీ.
(3) శ్రీ సయ్యద్ మస్తాన్ వలి గారు, ఏ.ఎస్.ఐ.793, ఇబ్రహింపట్నం, విజయవాడ సిటీ.
(4) శ్రీ జి.బి.సిహెచ్. ప్రసాద్ గారు, హెచ్.సి.1017, ఒన్‌టౌన్‌క్రైం, విజయవాడ సిటీ.
(5) శ్రీ వి.లోకేశ్వర సింగ్ గారు, హెచ్.సి.1400, సత్యనారాయణపురం, విజయవాడ సిటీ.
(6) శ్రీ యం.డి.మక్బుల్ బాషా, ఏ.ఆర్.హెచ్.సి.1223, సిటీ ఆర్మడ్ రిజర్వ్.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి శ్రీ జి.వి.జి. అశోక్‌కుమార్ ఐపిఎస్, సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు, ఎ.ఒ. శ్రీ రాజాభాస్కర్ గారు, విజయవాడ పోలీస్ అసోషియేషన్ అధ్యక్షులు సోమయ్య, అసోషియేషన్ సభ్యులు వి.గోపి, మరియు పదవీవిరమణ చేసిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు, సహచర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --